సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
22 శనివారం, జూన్ 2024 పేజీలు: 08


# మంత్రి హామీలు నెరవేరేనా?

**ప్రసూతి ఆసుపత్రి నిర్మాణం ఎప్పుడో - అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి**
**కోల్డ్ స్టోరేజ్ కోసం ఎదురుచూపులు - హామీలు నెరవేర్చాలని మంత్రికి ప్రజలు వేడుకోలు**



రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా రాయచోటి నియోజక వర్గ ప్రజలకు కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఆ హామీలు ఎప్పుడు నెరవేరుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం క్యాబినెట్‌లో మంత్రి స్థానం సంపాదించుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా పట్టణంలో కొత్తపల్లెలో జరిగిన బహిరంగ సమావేశంలో ముస్లిం మైనార్టీ మహిళల కోసం కొత్తపల్లెలో తన సొంత నిధులతో ఎసి ప్రసూతి ఆసుపత్రి నిర్మాణం చేపడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఆసుపత్రి నిర్మాణం ఎప్పుడు మొదలవుతుందని మైనార్టీ మహిళలు ఎదురుచూస్తు న్నారు. అంతే కాకుండా తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 4లో

## యోగతో మానసిక ప్రశాంతత

**విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి**



చెన్నూరు మేజర్‌న్యూస్ : ప్రతీ రోజు యోగా చేయడం వలన అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల విద్యాశాఖధికారి గంగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఈఓ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుండి బాలికల పాఠశాల వరకు పురవీదుల గుండా యోగ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చెన్నూరు శ్రీ కృష్ణ యోగ కేంద్రం యోగ శిక్షకులు డా.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్,టీడీపీ మండల కన్వీనర్ కే.విజయ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఐ.శివారెడ్డి, మానవతా సంస్థ చెన్నూరు శాఖ అధ్యక్షులు జి.ఎన్ భాస్కర్ రెడ్డి,టీడీపీ నాయకులు బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయుల జీవన శైలిలో యోగా దినచర్యగా ఉందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకొని ప్రతీ రోజూ కొద్దిసేపు యోగా,వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు వివరించారు.ప్రతి రోజు యోగ చేయడం వల్ల మెదడు పై ఒత్తిడి సమస్యలు తగ్గుతాయన్నారు.అనంతరం యోగ శిక్షకులు డా. వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించారు.ఈ అవగాహనా కార్యక్రమంలో రెండవ ఎంఈఓ సునీత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా రా'రాజు'

**మెజార్టీ సీట్ల గెలుపులో కీలకపాత్ర**
**అధిష్టాన ఆదేశాలే శిరోధార్యం**
**వ్యక్తిగత ప్రతిష్ట కంటే పార్టీ గెలిపే లక్ష్యంగా పనితీరు**
**నాలుగు నియోజకవర్గాల గెలుపులో కీలకపాత్ర**
**పెద్దిరెడ్డి కోటలో చమర్తి చాణక్యం**
**సరికొత్త రాజకీయాలు పరిచయం,,,**

అసలే వైసిపిలో నెంబర్ టూ గా వెలుగుతున్న వ్యక్తుల ప్రభావం జోరుగా ఉన్న ప్రాంతం. దీనికి తోడు గత ఎన్నికల్లో ఎక్కడా తమ పార్టీ జెండా ఎగరవేసిన దాఖలాలు లేవు. అయితే అలాంటి సమయంలో పార్లమెంట్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి, రాజంపేట అసెంబ్లీ సీటు ఆశించి, టికెట్ దక్కకపోయినా తమ అధినేత ఆదేశాలే శిరోధారంగా పార్టీ గెలుపుకు నిరంతరం కృషిచేసి, కావాలని జరిగిన అవమానాలు ఎత్తులు పై ఎత్తులను ఎదుర్కొని అన్నమయ్య జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో కూటమి జెండా ఎగరవేసి, గతంలో ఏ నాయకుడికి లేని రికార్డును సాధించి అన్నమయ్య జిల్లా రా'రాజు'గా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నిలిచారు.



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ చమర్థి జగన్ మోహన్ రాజు ఒక విద్యాసంస్థల అధినేతగా అందరికీ సుపరిచితం అయిన ఆయన తమ విద్యాసంస్థలను ఎంత విజయవంతంగా నడిపిస్తున్నారో, ప్రస్తుతం అంతే విజయవంతంగా మొన్న జరిగిన ఎన్నికలలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులుగా నడిపించారు. ప్రతి నాయకునికి రాజకీయాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని, అవకాశం కోసం ఎదురు చూసే ప్రస్తుత తరుణంలో తన వ్యక్తిగత ప్రతిష్ట కంటే తనను నమ్మి తనకు అవకాశం కల్పించిన పార్టీ గెలుపే ముఖ్యంగా, అధినేత ఆదేశాలే శిరోధార్యంగా పనిచేసే అన్నమయ్య జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులు గెలవడంలో కీలక పాత్ర వహించారు. హంగామా కంటే పార్టీ గెలుపు కోసం చేయవలసిన పనులతోనే పార్టీ 8 లో

# ఆకాశమంటుతున్న కూరగాయ ధరలు

**కూరగాయల ధరలు పైపైకి - అమాంతంగా పెరిగిన కూరగాయ ధరలు**
**పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాల - వర్షాలతో తగ్గిన దిగుబడులు**

పులివెందుల మేజర్ న్యూస్ : మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశమంటుతున్నాయి. అకాల వర్షాల వల్ల కూరగాయలదిగుబడి తగ్గింది. రూ. 100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతు న్నారు. కూరగాయల ధరల మంట చూసి పట్టణ, నగర వాసులు ఉసూరు మనాల్సి వస్తోంది. మొన్నటిదాకా ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. ఎండా కాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి సగం తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో పట్టణానికి, నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని వారు అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడు గంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు అని రైతన్నలు



వాపోతున్నారు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయల దిగుబడి తక్కువ అయిందని రైతులు అంటు న్నారు. బీర కిలో రూ.40కి పెరిగి పోయింది. అది రిటేల్ మార్కెట్లో 60 వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ. 45కి పెరి గింది. అది రిటేల్లో

## పదునెక్కుతున్న వ్యవసాయ పరికరాలు

8లో



తొండూరు మేజర్‌న్యూస్ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వేసవి దుక్కులకు సమయం రానే వచ్చింది. దీంతో రైతన్నలు వ్యవసాయ పరికరాలకు పదును పెడుతున్నారు. వాతావరణం కూడా అనుకూలించడంతో రైతన్నలు వేసవి దుక్కులపై దృష్టి సారించారు. ఇటీవల పదును వర్షాలు పడడంతో రైతన్నలు వ్యవసాయం పట్ల మరి హుషారవుతున్నారు. దీనితో క్షణం తీరికలేకుండా రైతన్నలుపొలం గట్లవైపు తిరుగుతున్నారు. ఒకవైపు ఎండలు ఉన్నప్పటికీ మరోవైపు గాలులు మొదలయ్యాయి. సాధారణంగా మే నెల 15 నుంచి ప్రకృతి సహజ సిద్ధంగా గాలులు మొదలవుతాయి. జూన్ లో మొదలవ్వాల్సిన ఏరువాక చేద్యాలు బహుశా ఈ దఫా ముందస్తుగా వచ్చేసాయి. ఈ వేసవి దుక్కులు ఏడాది పొడవునా సాగు చేసుకునే పంటలకు మిక్కిలి 6లో

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

## బీజేపీ మండల అధ్యక్షులు గాడి భాస్కర్



చెన్నూరు మేజర్ న్యూస్: క్రమం తప్పకుండ యోగా చేయడంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతామని చెన్నూరు బీజేపీ మండల అధ్య క్షుడు గాడి భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ నేతలు యోగా దినోత్సవాన్ని శుక్రవారం శ్రీ కృష్ణ యోగ కేంద్రం యోగ శిక్షకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ యోగా చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటా యన్నారు. యోగాను జీవనంలో భాగంగా అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. యోగ చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని యోగ చేయడం వల్ల మానవునికి ఎన్నో లాభాలు ఉన్నా యన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు యోగా సనాలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదినేని వెంకటసుబ్బయ్య, అతికారి రవి, రెడ్డి ప్రసాద్, శ్రీనివాసరాజు, రాజేశ్వర్ రెడ్డి, గోదిన గంగాధర్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యం



సుండుపల్లి మేజర్ న్యూస్ శుద్ధ చతుర్దశి ఏరువాక పౌర్ణమి అయినా శుక్రవారం బహుదానది తీరాన కొలువైన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామిని, సిద్దేశ్వర స్వామిని, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు సుఖసంతోషాలతో ఉండేటట్టు చూడాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు 17వ శాసనసభ్యునిగా బాధ్యతలు చేపట్టిన కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం టిడిపి 17వ శాసన సభ్యునిగా నల్లారి కిషన్‌కుమార్ రెడ్డి శుక్రవారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో వైసీపీ అభ్యర్థిగా వాయల్పాడుకు చెందిన చింతల రామచంద్రారెడ్డి గెలుపొందారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత 4-4-2022లో ఏపీలో ఉన్న 13 జిల్లాలకుగాను 26 జిల్లాలుగా చేశారు ప్రస్తుతం నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తొలిసారిగా శాసనసభ్యునిగా బాధ్యతలు చేపట్టారు.

# ధూపదీప నైవేద్యనిధి పథకం లబ్ధిని పెంచినందుకు ధన్యవాదములు

పీలేరు మేజర్ న్యూస్ ధూపదీప నైవేద్య పథకం నుండి 50 వేల రూపాయల కంటే తక్కువ ఆదాయం కలిగిన ఆలయాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఆలయ అర్చకులకు ఇస్తున్న 5వేల రూపాయలను 10వేల రూపాయలకు పెంచుతూ ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినందుకు మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ మండల కన్వీనర్ సంతోష్ కుమార్ అయ్యర్, తెలిపారు. తెలుగు దేశం పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన 2 వారాల లోపే 50వేల రూపాయలు లోపు ఆదాయం ఉన్న దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాల కొరకు అర్చకులకు ఇస్తున్న పారితోషకాన్ని 5 వేల నుంచి 10 వేల రూపాయలు పెంచుతూ తొలి సంత కం చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే గతంలో ఎన్నో విభిన్నమైన పథకాలను ప్రవేశపెట్టి లక్షలాది బ్రాహ్మణ కుటుంబాల్లో వెలుగు నింపినటువంటి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఇప్పుడు ఎటువంటి నిధులు లేక గత ప్రభుత్వ పెద్దల చేత మోసగించబడి ఎటువంటి పథకాలు అమలు జరగక నిర్వీర్యమైపోయిన బ్రాహ్మణ సంక్షేమ సంస్థకి సకాలంలో నిధులు కేటాయించినందున తద్వారా నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలలో వెలుగులు నింపారని సంతోష్ కుమార్ తెలిపారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి



వీరబల్లి మేజర్ న్యూస్ రుణాలు సకాలంలో సక్రమంగా చెల్లించాలని స్త్రీనిధి ఏ.జి.యం. ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాని పాయ సచివాలయంలో జరిగిన గ్రామ సమాఖ్య జన రల్ బాడీ సమావేశానికి ఆయ న హాజరై మాట్లాడారు. స్త్రీనిధి రుణాలు గత రెండేళ్లుగా బకాయిలు ఉండడం వల్ల కొత్త రుణాలు ఆపివేశామని ఈనెల ఆఖరికి అందరూ చెల్లించాలని చెప్పారు. ఏరియా కోఆర్డినేటర్ కొండా. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలకు బ్యాంకులనుండి పొందిన రుణాలకు 10లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక సర్పంచ్ నేతి. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మహిళలకే అందిస్తోందని అర్హులందరు అందుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల అన్నీరుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపియం ఖాదర్ వలి,స్త్రీనిధి మేనేజర్ హరీష్, సీసీలు కృష్ణయ్య, వెంకటలక్ష్మి, విఓఏ రెడ్డెయ్య పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



చాపాడు మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గాయత్రి హైస్కూల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే యోగా ఆసనాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, కందుల మురళీ, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సుబ్బరామిరెడ్డి, లింగందిన్నె చిన్న గోపాల్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు చీపాడు శీనయ్య పాల్గొన్నారు.

# నేడు సత్యసాయిబాబా పుష్పపల్లకి సేవ

## సత్యసాయి సేవా సమితి సభ్యుల వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో శనివారం సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తి సత్యసాయి బాబా పుష్పపల్లకి అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే, ఈ ఏడాది సత్య సాయిబాబా పుష్పపల్లకి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ పురవీధుల్లో పుష్పపల్లకి కన్నులపండుగలా సాగుతుందన్నారు. 23వ తేదీ ఆదివారం ఎనుములవారి పల్లెలో ఉదయం 9 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు భజనమండలి సాధనసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు, భక్తులు పుష్పపల్లకి సేవను తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

# బిజెపి అధ్యక్షురాలును కలిసిన వాకచర్ల



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరుని శుక్రవారం రైల్వే కోడూరు బిజెపి సీనియర్ నాయకులు వాకచర్ల సుబ్బారావు కలిసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ఎంపిగా గెలిచిన సందర్భంగా ఆమెను అభినందించడానికి వచ్చినట్లు వారు తెలిపారు. పార్టీ కార్యాలయంలో పలువురు బిజెపి సీనియర్ నాయకులను కలిసినట్లు సుబ్బారావు తెలిపారు.

# మోడీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా తయారైందని, ఒక్క పోటీ పరిక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థ, చేతకాని, దద్దమ్మ ప్రభుత్వం తయారైందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ఆప్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత పదేళ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వంలో 72 సార్లు పరిక్ష పేపర్లు లీక్ అయ్యాయని తెలిపారు. ప్రధాని మోడీ మౌనం వీడి నీట్ పై మాట్లాడాలని, నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ పకడ్బందీగా నిర్వహించాలని, విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేత రహంతుల్లా, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, వేమయ్య, రవి, నాగరాజు, సుబ్బ రాయుడు, వినయ్, బద్రీ, రాజా, బాషా, దాదాపీర్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తొలి అడుగు పడింది



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తొలి అడుగు పడిందని, నేడు శాసనసభ గౌరవసభగా మారిందని టిడిపి యువ నాయకులు జోళపాళ్యం దేవేంద్ర (చిన్ని) హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషాలతోపాటు 164 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. దీనిని పురస్కరించుకొని టిడిపి నాయకులు శేషాచలపతి, ఆదెప్పశెట్టిగారి మురళి, అనిల్, రామాపురం శీనాలతో పాత్రికే యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అనుభవం, ముందుచూపు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ తాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైకాపా పాలన నుండి విముక్తి కల్పించేందుకు ఎన్నో త్యాగాలు చేశారన్నారు.ఆయన త్యాగ ఫలితమే నేడు ఎన్డీఏ కూటమి అఖండ విజయానికి కారణమైందన్నారు.చంద్రబాబు,పవన్ కళ్యాణ్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించుకున్నారన్నారు.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయక మునుపే అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు.కోమటివాని చెరువు, సీటీఎం చెరువు సుందరీకరణ, ఔటర్ రింగ్ రోడ్డు,చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం,మదనపల్లి నుండి నిమ్మనపల్లి,రామసముద్రంకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి,అక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మదనపల్లి జిల్లాను షాజహాన్ బాషా సాకారం చేస్తారని ఆయన స్పష్టం చేశారు.ఇక్కడ ప్రజల మొర ఆలకించి ఆ దేవుడు 15 ఏళ్ల తర్వాత టిడిపి మంచి వ్యక్తిని మదనపల్లి ఎమ్మెల్యేగా గెలిపించారని, నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

# రామయ్య కొలువులో కడప జిల్లా ఎస్పీ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిని శుక్రవారం కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కుటుంబ సమేతంగా దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో ఆయనకు లాంఛనంగా స్వాగతం పలికి ఆలయ ప్రదక్షణ గావిస్తూ రామయ్య కోవెలలోకి తీసుకెళ్లారు. అనంతరం ఆయన గోత్రనామాలతో అర్చకులు శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆయనకు వేద ఆశీర్వచనం గావించి శాలువాతో పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి సిబ్బంది, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు స్థానిక పోలీసులు ఉన్నారు.

# చంద్రబాబు పాలనతో ఏపీ సస్యశ్యామలంగా మారుతుంది

– కురవంక ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడు స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన లో ఏపీ సస్య శ్యామలంగా మారుతుందని, మదనపల్లి ప్రజల చిరకాల స్వప్నం జిల్లా కేంద్రంగా మారబోతోందని మదనపల్లి మండలం,కురవంక పంచాయతీ ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయం నందు సియం చంద్రబాబు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు అసెంబ్లీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారికి శు భాకాంక్షలు తెలియజేసి చిత్ర పటాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల రాజధాని అమరావతి,ఐదు కోట్ల ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే పూర్తి చేయడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పనతో పాటు, బాలబాలికలం దరినీ అక్షరాస్యులుగా మార్చడానికి చంద్రబాబు శ్రీకారం చుట్టా రన్నారు. కురవంక పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే సంపూర్ణ సహకారం అందిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైగారి భాస్కర్, బిసిహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాసులు, లోకేష్, జెండా బుజ్జన్న పాల్గొన్నారు.

# ప్రజాసేవకు తెలుగుదేశం శ్రేణులు పునరంకితం కావాలి

టిడిపి నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు పిలుపు



మదనపల్లె, మేజర్ న్యూస్ : ప్రజాసేవకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పున రంకితం కావాలని టిడీపి 32 వార్డ్ ఇంచార్జ్ గంగారపు రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం 32 వార్డు సచివాలయం నందు సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి,పవన్ కళ్యాణ్,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిత్రపటాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోదరుడు జంషీర్ హాజరు కాగా మార్పురి నాగార్జున బాబు (గాంధీ),మార్పురి రమేష్,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,జోళపాలెం భవానిప్రసాద్, జోళ పాలెం దేవేంద్ర (చిన్ని), రాటకొండ శ్రీనివాసులు నాయుడు, సురేంద్ర, ఆది నారాయణ, వేల్పుల వెంకటేష్,చంద్రమోహన్ రెడ్డి,జెసిబి మధుసూదన్ రెడ్డి,ముద్దుకృష్ణ, తిమ్మనాయుడు కార్యక్రమానికి తదురులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జంషీర్, రామ్మూర్తి నాయుడులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ప్రధాని మోడీ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇక మీదట రాష్ట్ర ప్రజలకు అన్ని మంచి రోజులేనని స్పష్టం చేశారు. పాలకులుగా కాకుండా ప్రజాసేవకులుగా పని చేద్దామని వారు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు ఫిజియోథెరపిపై అవగాహన



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫిజియోథెరపిపై అవగాహన కల్పించినట్లు హెచ్ఎం శివ మునెమ్మ తెలిపారు. శుక్రవా రం ఆ పాఠశాలలో నిజాం ఫిజియోథెరపి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్, వెంకట రమణలు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెయిన్ కిల్లర్స్ వాడకుండా ఫిజియోథెరపి చేసే విధానం, అలాగే మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే సైడ్ ఎఫెక్ట్ గురించి, అవి రాకుండా నివారించేందుకు తగిన సలహాలు సూచనలు చేశారు. తలనొప్పి, మెడనొప్పి, పెరాలిసిస్‌లకు ఏవిధమ్కైన వ్యాయామం చేయాలో క్లుప్తంగా వివరించారు. అనంతరం వినికిడి లోపం ఉన్న చిన్నారికి ఎంఇఓ జాఫర్ సాదీక్ చేతుల మీదుగా వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు జాఫర్ సాదీక్, స్టాలిన్ ఐజాక్, భవిత దివ్యాంగ కేంద్రం ఐఈఆర్టీ యశోద, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తాం

31వ వార్డు ఇంచార్జ్ తమ్మిశెట్టి రామక్రిష్ణ స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్డిఏ కూటమి విజయం కోసం 31వ వార్డు దిగువ కురవంక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను గెలిపించారని స్థానిక నాయకులు,వార్డు ఇంచార్జి తమ్మి శెట్టి రామక్రిష్ణ పేర్కొన్నారు. శుక్రవారం దిగువ కురవంక 31వ వార్డు సచివాలయం నందు ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ శాసన సభ్యులు షాజహాన్ బాషా చిత్రపటాలను ఎమ్మెల్యే సోదరుడు యువ నాయకుడు మహమ్మద్ జంషీర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ జంషీర్ మాట్లాడుతూ స్థానిక నాయకులు అందరూ సమన్వయం చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను అర్హులైన వారికి అందేలా చూడాలని కోరారు. అలాగే సచివాలయంలో సిబ్బంది ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ బి.చలపతి, శ్రీరాములు, టైలర్ బాబు, సుజాతమ్మ, శ్రీనివాసులు నాయుడు, నాగభూష ణం, ఓజి రామచంద్ర, తమ్మిశెట్టి అది నారాయణ, షేక్‌దాదు సాహెబ్, బిసి హెచ్పిఎస్ రామకృష్ణ, మొటుకు రమణతోపాటు కార్యక్రమం విజయ వంతం చేయడానికి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణ రెడ్డి, 34 వార్డు ఇంచార్జి బొమ్మిశెట్టి పురుషోత్తం, రామ్మూర్తి నాయుడు, కోనభాస్కర్, ప్రభాకర్,వేల్పుల వెంకటేష్, గాంధీ రమేష్, అంజనమ్మ, ఓజి లక్ష్మి, దేవమ్మ, గుర్రం అదెప్ప, సురేష్, జయచంద్ర, సచివాలయం అడ్మిన్ మనోహర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి: సిపిఐ



బద్వేలు మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభు త్వ స్థలాలను భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ బద్వేలు రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జె.వి.భవన్‌లో సిపిఐ బద్వేలు మండల సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడ్డారని వివిధ సర్వే నెంబర్లలో అక్రమ లేఔట్లతో వెంచర్లు వేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని వాటన్నిటిని వెంటనే ఇప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలన్నారు. పుటాయపల్లె, గొడుగునూరు, కొంగలవీడు,కొత్తచెరువు, అబ్బుసాయిపేట, ప్రాంతాలలో బినామీ పేర్లతో ఒక్కొక్కరి ఆధీనంలో వందల ఎకరాల భూములు ఉన్నాయని వాటన్నింటినీ సర్వే చేసి స్వాధీనం చేసుకొని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు పంచా లన్నారు. గత ప్రభుత్వంలో ఈ అవకతవకలపై ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు భూములు వంకలు వాగులు కల్వర్టులను సైతం పగలగొట్టి నిర్మాణం చేపట్టిన వాటిని స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మునిరత్నం సోందాసు ప్రతాప్ విజయ రావు పుల్లయ్య రమణ ఆనందరావు ఓబయ్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌టి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్: బద్వేలు మండలంలోని సి.బోయనపల్లి గ్రామంలో ఎస్టి కాలనీలో దీర్ఘకాలంగ పరిష్కారం కానటువంటి స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ.పీ. వ్యవసాయ కార్మిక సంఘం బద్వే లు మండల కార్యదర్శి పి.రవి చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ బోయిన పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలోవారు మాట్లాడుతూ గ్రామంలో సి.సి.రోడ్లు, మంచినీరు మురికి కాలువలు, వీధి కరెంటు పోల్ వీధిలైట్ల సమస్యలు ఉన్నాయని, అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని దీనివల్ల ప్రజలు,అవస్థలు పడుతున్నారని వెంటనే వీటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో సమస్యలను అప్పటి నాయకులు, అధికా రులు గాలికి వదిలేశారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఉపయోగంలేకపోయిందని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో నైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్క రించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఈ బోయిన్పల్లి గ్రామంలో ఎస్టి కాలనీలో నూతన కమిని 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్ష కార్యదర్శు లుగ అనసూర్య పి.రమాదేవి కమిటీ సభ్యులుగా వి.శ్వేతకు వెంకటలక్ష్మి రవణమ్మ య.వెంకటయ్య సి.రామయ్య ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఈ.రమణయ్య పాల్గొన్నారు.

# కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్



బద్వేల్ మేజర్ న్యూస్: కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా సహాయ మంత్రిగా బాధ్య తలు స్వీకరించి మొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా మిత్రు లు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని గుంటూరు లోని తన స్వగృహం నందు శుక్రవారం కలిసి శుభా కాంక్షలు తెలియజేసిన డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లా డుతూ సామాన్య కుటుంబం నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదగడం చాలా సంతోష కరమైన విషయం గా తెలిపారు. ఈ నాటి భారత దేశ యువతకు పెమ్మసాని చంద్రశేఖర్ విజయం స్ఫూర్తిదాయకమని, యువత కూడా తనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ, దేనికి తలవంచక నిజాయితీగా తెలుగుజాతి సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిన వ్యక్తి. రాజకీయ రంగ ప్రవేశం చేసి యువత, సామాన్యులు కూడా రాజకీ యాల్లో పట్టుదల ఉంటే రానించవచ్చని నిరూపించిన వ్యక్తి. ఇలాంటి గొప్ప వ్యక్తులను రాజకీయ సమాజానికి పరిచయం చేయగలిగిన పార్టీ ఒక్క తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని ఆయన పట్టుదల పోరాట పటిమ కలిగిన గొప్ప నాయకుడైన చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి పునాదివేనున్నారని ఆయన సేవలను కొనియాడారు. రాజకీయ రంగంలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిగా మా పెమ్మసాని ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరో హిం చాలని తెలుగుప్రజల గుండెల్లో స్థానం ఏర్పరచు కోవాలని మనసారా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియ జేశానని రాజశేఖర్ పేర్కొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పాలన సాగుతుంది

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ కితాబు

మదనపల్లె,మేజర్ న్యూస్ : స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ కితాబునిచ్చారు. శుక్ర వారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని నిమ్మన పల్లె కూడలి, టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.జె. వెంక టేష్ మాట్లాడుతూ గత వైకాపా పాలన లో ఆ పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశా రన్నారు. దీంతో రాష్ట్రంలో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రజలు ఓపికగా భరించి ఓటు రూపంలో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిం చారన్నారు. కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించవచ్చునన్నారు. చంద్రబాబు జనరంజకమైన పాలన అందించి,సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర



ప్రజలకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జి.శంకర్, పి.రవి,రెడ్డెప్ప,షేక్ తయూబ్, మస్తాన్, దేవకి, షాజహాన్, ఫర్వీన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన దళిత నాయకులు

**విగ్రహాల శిలాఫలకాలను ధ్వంసం చేసే రాజకీయ సంస్కృతిని ప్రోత్సహించవద్దు-డాక్టర్ బియ్యాల**



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: : రాష్ట్రం లో ఇటీవల కాలంలో అంబేద్కర్ విగ్రహాలు వాటి శిలాఫలకాలను కొందరు గుర్తు తెలి యని వ్యక్తులు విధ్వంస కారులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాలు ధ్వంసం చేయడం అవివేకమని ప్రపంచ జ్ఞాని ఇలాంటి మహో న్నత వ్యక్తిని అవమానించడం కోనసీమ జిల్లా లోను అంబేద్కర్ రైల్వే కోడూరులో శిలాఫ లకం తొలగించడం యావత్ బలహీన వర్గాల ను అవమానించడం ఎంతవరకు సమంజస మని జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ బి.ఎల్.రమణ విమర్శించారు ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ స్మరించుకుంటూ ఉంటే మన భారత దేశంలో కొంతమంది తెలివి లేని వారు అవమానించడం మంచిది కాదని విమర్శించారు రైల్వే కోడూరులోను సీసీ కెమెరాలు ఆధారంగా అంబేద్కర్ విగ్రహం శిలాఫలకం తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బియ్యాల రమణ మీడియా వేదిక డిమాం డ్ చేసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం వర్ధిల్లాలి నినాదాలతో దళిత నాయకులతో కలిసి హెూరెత్తించారు ఈ కార్యక్రమంలో విలేకరులు చిన్నయ్య హరి శ్రీహరి చంద్రశేఖర్ రాజేష్ జనార్ధన్ రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# అందరి బంధువుగా ముక్కా వరలక్ష్మి

**పిలిస్తే పలుకుతానంటున్న మహిళ నేత - ఎల్లప్పుడూ ప్రజలతోనే మమేకం**

**సరికొత్త రాజకీయాలకు నిలువుటద్దంగా నిలుస్తున్న వైనం**





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ సామాన్యంగా రాజకీయ నాయ కులు వారి కుటుంబ సభ్యులు కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజలతో మమే కమవుతూ వారిని ప్రసన్నం చేసుకొని కల్లబొల్లి మాటలు చెబుతూ అటు తర్వా త కనిపించని దాఖలాలను మనము చా లా చూసే ఉంటాం. అయితే సామాజిక సేవలు కొనసాగిస్తూ, ఎన్నికల సమ యంలో తమ శక్తికి మించి పురుషులకు దీటుగా రాజకీయాలు కొనసాగించి, రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూట మి అభ్యర్థి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషిచేసిన ముక్కా కుటుంబానికి వెన్నుముక ఆయన ఒక మహిళ ఎన్నికలు అయిపోయి, ఫలితాలు వచ్చిన ఇక ప్రజలతో మనకు పనేముంది అని అనుకోకుండా పిలిస్తే పలుకుతానంటూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎక్కడ ప్రజలు ఆహ్వానిస్తే అక్కడ కార్యక్రమాలకు హాజరవుతూ అది తక్కువ సమయంలోనే అందరికీ తలలో నాలికగా మారిపో యారు. మరి ఆమె ఎవరు అనుకుంటున్నారా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ము క్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి. సామాన్యంగా రాజకీయాలలో ఒక కుటుంబం కొనసాగుతుందంటే ఆ కుటుంబంలో ఉండే ప్రతి ఒక్క వ్యక్తికి కుటుంబ పరంగా అండగా ఉండే మహిళలను చూసి ఉంటాం కానీ, తమ కుటుంబ పెద్ద తీసుకున్న ఒక ఛాలెంజ్‌ను ఎలాగైనా నిలబెట్టుకోవాలని ఆశ యంతో నిరంతరం ఎండనక వాననకా పనిచేసి తమ కుటుంబ పరువు తో పా టు, తమపై నమ్మకం ఉంచుకున్న పార్టీ పెద్దల గౌరవాన్ని కూడా కాపాడేందుకు కృషిచేసిన మహిళలను మాత్రం మనం ముక్కా కుటుంబంలోనే చూడగలం. ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ముక్కా వరలక్ష్మి హాజరవుతున్న కార్యక్రమాలే భారీగా కనిపిస్తున్నాయి. ఒక మహిళా నేతగా నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం ఇచ్చిన హామీ మేరకు ఎవరు ఏ కార్యక్రమానికి పిలిచినా, మొన్ననే కదా ఎన్నికల అయింది ఇప్పుడే ఎందుకులే అని అనుకోకుండా, ప్రజలను తమ ఇంటి వద్దకు రానివ్వకుండా తానే వారి వద్దకు వెళుతూ ప్రజలకు కావలసిన సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరి గత రాజకీయాలకు భిన్నంగా అవకాశవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఎన్నికల సమయంలోనే కాదు అవసరం ఉందా లేకున్నా ప్రజలకు అండగా మేము ఉంటామంటూ, ఒక మహిళగా అమ్మగా నియోజకవర్గ ప్రజల కోసం ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్న వరలక్ష్మిని చూసి పలువురు అభినందనల తో పాటు ఆశ్చర్యం కూడా వ్యక్తం చేస్తున్నారు.

**నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు**

గత రెండు మూడు నెలలుగా భారీ ఎన్నికల షెడ్యూల్‌తో పెద్ద పెద్ద నాయ కులే ఎన్నికలయ్యాక విశ్రాంతి తీసుకుంటుంటే, ఒక మహిళ నేతగా తమ కు టుంబం నిలబెట్టిన అభ్యర్థి విజయం సాధించిన ఇప్పటికీ ఏమాత్రం అలసత్వం వహించకుండా ప్రజలకు ముక్కా వరలక్ష్మి వెళ్తున్న తీరు అందరినీ అమితంగా ఆకట్టుకుంటుంది. శుక్రవారం కూడా ఓబులవారిపల్లెలో పాఠశాలల్లో జరిగిన యోగా దినోత్సవంలో పాల్గొని, అటు తర్వాత పుల్లంపేటలో జరిగిన సత్యనారా యణ వ్రతంలో పాల్గొనడం, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, పిలిస్తే పలుకుతా సమస్యలు పరిష్కరిస్తా అనేలా ము క్కా కుటుంబం తరపున ముక్కారూపానందరెడ్డి తో పాటు, ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డికి తోడుగా ఇప్పుడు మహిళా నేత ముక్కా వరలక్ష్మి అందరికీ తలలో నాలుకలా మారిపోయారు. ఎమ్మెల్యే మనవాడే మనకేముం దులే అనుకోకుండా, గత నాయకుల మాదిరి ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వెళ్లకుండా ప్రతినిత్యం ప్రజాహితం అనే మాటకు విలువనిస్తూ ముందుకు వెళ్తున్న ముక్కా వరలక్ష్మి ని నియోజకవర్గ మహిళలతో పాటు పలు వురు నాయకులు కూడా ప్రశంసిస్తున్నారు. మరి అవకాశవాద రాజకీయాలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో రాజకీయం అంటే ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమేనని నిరూపిస్తున్న ముక్కా కుటుంబం రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే అభివృద్ధి పరంగా వెనుకబడిపోయిన రైల్వే కోడూరు నియోజకవర్గం ఈ ఐదే ళ్లలో అభివృద్ధి పథంలో నడుపుతారని, ముక్కా కుటుంబం నాయకులపైనే ఆశ లు పెట్టుకొని పలువురు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరి చూడాలి సరికొత్త రాజకీయాలకు తెర తీసిన వారు అభివృద్ధి పథంలో కూడా తమ మార్కు చూపించాలని ఆశిద్దాం.

# ఆకాశమంటుతున్న కూరగాయ ధరలు

మొదటిపేజీ తరువాయి



20కి పావు కిలో అమ్ముతున్నారు. అలాగే కాకరకాయ 60 రూపాయలు, మిరప 60 బెండకాయ 30, క్యారెట్ 40 ఇలా అన్ని కూరగాయల ధరలు దాదాపు రెండు రెట్లు పెరిగింది అని వారంటున్నారు. అన్ని కూరగా యల ధరలు దాదాపు ఇదే తీరులో పెరి గాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైం దనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా. చేతికందకుండా పోతోంది అని రైతన్న ఆవేదన చెందు తున్నారు. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగా యల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్కు కూర గాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని పట్టణానికి, నగరాలకు మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు. రైతులు అప్పు సప్పుచేసి పంటలు పండించి కాపు చేతికొచ్చే టయానికి అకాల వర్షాలు ఈదురుగాలులు రావడంతో రైతన్న కుదేలు అయిపోతు న్నారు. బ్యాంకులో తీసుకున్న అప్పులు కూడా కట్టలేని పరిస్థితిలోకి రైతన్న పోతున్నారు. ఓ పక్క ప్రభుత్వాలు ఆదుకుంటాయని సబ్సిడీ ధరలకే రైతు లకు ఎరువులు, విత్తనాలు అందిస్తారని రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ వారి ఆశ నిరాశ అయిపోయిందని వారంటున్నారు. ప్రభుత్వాలు డ్రిప్పు పరికరాలు సబ్సిడీ కింద ఇస్తే కాస్తో కూస్తే నష్టాలు రాకుండా పెట్టిన పెట్టుబడులకైనా డబ్బులు వస్తాయని వారంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతన్నను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మంత్రి హామీలు నెరవేరేనా?

మొదటిపేజీ తరువాయి

విగ్రహం ఏర్పాటు చేస్తే అప్పటి ప్రభుత్వం ఆ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడంతో ప్రజా సంఘాల సభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి జరిగిన విషయం చెప్పడంతో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించిన స్థానంలోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ఆ విగ్రహం ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ప్రజా సంఘాల సభ్యులు ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా పట్టణంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లను కట్టించి ఇస్తానని జర్నలిస్టులకు హామీ ఇవ్వడం జరి గింది. జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలు ఎప్పుడు పూర్తి చేసి ఇస్తారని జర్నలిస్టులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా చిన్నమండెం మండలం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కోల్డ్ స్టోరేజ్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కోల్డ్ స్టోరేజ్ ను ఎప్పుడు నిర్మిస్తారని చిన్నమండెం మం డల ప్రజలు మదిలో గుసగుసలాడు కుంటున్నారు ఇప్పటికైనా రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చాలని రాయచోటి నియోజక వర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతే కాకుండా టిడిపి అధి కారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ భూములను ఆక్రమంగా కబ్జా చేసిన వారి నుంచి భూములను తిరిగి అప్పగిస్తామని హామీ ఇచ్చారు. ఈ అన్యాక్రాంతం అయిన భూములు తిరిగి ఎప్పుడు అప్పగిస్తారని భూములు కోల్పోయిన బాధి తులు వేడు కొంటున్నారు. అదే విధంగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు అభి వృద్ధికి కృషి చేస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు ఎప్పుడు మొదలు పెడతారని లక్కిరెడ్డిపల్లె వాసులు ఎదురుచూస్తున్నారు.

**మంత్రి దృష్టికి మరికొన్ని సమస్యలు:**

2010వ సంవత్సరంలో రాయచోటి పట్టణంలో రింగు రోడ్డును ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రింగు రోడ్డు రెండు చోట్ల అసంపూర్తిగా ఉన్నది. సుండుపల్లె మార్గంలో, చిత్తూరు మార్గంలోని రింగురోడ్డు కొన్ని కారణాల వల్ల అసంపూర్తిగా ఉన్నది. గత నాయకులు ఈ రింగు రోడ్డును మరి చారు. మంత్రి హోదాలో అయిన అసంపూర్తిగా ఉన్న రింగు రోడ్డును పూర్తి చేయాలని పట్టణ ప్రజలు వేడుకొంటున్నారు. అంతే కాకుండా నాలుగు దశా బ్దాల కిందట రాజంపేట టు తుంకూర్ వయా కదిరి రోడ్డు మార్గం ఏర్పాటు చేసేందుకు అప్పటి ప్రభుత్వం పనులు చేపట్టడం జరిగింది. కొంత వరకు రోడ్డు పనులు పూర్తి అయి అవి కాస్త నిలిచిపోయాయి. రాజంపేట నుంచి ఈ రోడ్డును కొంత మేర పూర్తి అయి మరికొంత భాగం అసంపూర్తిగా ఉన్నది. ఈ రోడ్డును మంత్రి చొరవ తీసుకుని పూర్తి చేస్తే రాయచోటి పట్టణంలో కొంత మేర అయిన ట్రాఫిక్ సమస్య తీరుతుందని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. 2014వ సం వత్సరంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నిర్మించారు. అవి కూడా దాదాపుగా 80 శాతం నిర్మాణాలు పూర్తి అయ్యాయి. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ టిడ్కో ఇళ్లను పూర్తి చేయలేదు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుణంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించేందుకు రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి చేస్తారని లబ్దిదారులు కోటి ఆశలతో ఉన్నరన్నది వాస్తవం. పెట్రోల్ బంకు సమీపంలో షాదిఖానా వినియోగంలోకి వస్తే పేద ప్రజలు పెళ్లిళ్లు చేసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి వినియోగంలోకి చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. కొంత మేర మరమ్మత్తులు చేసి ఆపివేశారు. రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన చొరవ తీసుకుని షాదిఖానా ఆగిపోయిన మరమ్మత్తులను పూర్తి చేస్తే పేద మైనార్టీ ప్రజ లకు చాలా మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## అదనపు ఎస్పీ లోసారి సుధాకర్



కడప క్రైం మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు నగరంలోని ఉమేష్ చంద్ర స్మారక కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ పాల్గొని, పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ లోసారి సుధాకర్ మాట్లాడుతూ– ప్రతీ ఒక్కరూ తమ జీవనశైలిలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతీ రోజూ యోగా చేయడంతో అనారోగ్య సమస్యలు దూరం కావడంతోపాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుం దన్నారు. కావున, పోలీసు అధికా రులు, సిబ్బంది శారీరక, మానసిక సమతుల్యం కోసం తప్పనిసరిగా యోగా చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, డి.టి.సి డి.ఎస్పీ రవికుమార్, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ రమాకాంత్, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్,శ్రీశైల రెడ్డి, టైటాస్, వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి, చిన్న చౌక్ సిఐ నరసింహా రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు నని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హరి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపం చ యోగా దినోత్సవం సందర్భం గా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ హరి శివ ప్రసాద్ రెడ్డి హబీబుల్లా,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజా రావు, తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు యోగ ప్రాసెస్తాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కుటుంబంలోని వారు కాకుండా పక్కింటి వారికి కూడా యోగాపై అర్థమయ్యే విధంగా వివరించాలని వారు అన్నారు .అనంతరం విద్యార్థులకు యోగాసనాలు కూడా వేయించి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే విధానాన్ని గురించి వివరించారు

# దోమ కాటు - ఆరోగ్యానికి చేటు

## డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్: ఖాజా మోద్దీన్



వేముల మేజర్ న్యూస్ శుక్రవారం ఫ్రైడే- డ్రైడే మలేరియా వ్యతిరేక మాసోత్సవము సందర్భంగా వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో పులివెందుల డిప్యూటీ వైద్య అరోగ్య శాఖాధి కారి డాక్టర్ ఖాజా మోద్దీన్ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే, మలేరియా వ్యతిరేక మాసోత్సవము నిర్వహిం చడమైనది. ఈ కార్యక్రమములో డెప్యూటీ వైద్య అరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మోద్దీన్ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా. బోదకాలు, మెదడువాపు వ్యాధి వంటి వ్యాధులు దోమల ద్వారా వస్తాయి అని దోమల వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయపీచుతో బాగా శుభ్రపరచి, కడిగి ఆరబెట్టవలయును. ఊరిలో అందరూ ఒకేరోజు డ్రైడేని పాటించిన డెంగ్యూ, మలేరియా జ్వరలను సమర్ధ వంతంగా అరికట్ట వచ్చును. అని సిద్ధయ్య తెలిపారు. కార్యక్రమములో అరోగ్య కార్యకర్త నాగేశ్వరీ. సి.హెచ్.ఓ. వీణా కుమారీ ఆశా కార్యకర్త లక్ష్మి దేవి, శాంతి, లక్ష్మీ దేవి పాల్గోన్నారు.

# మలేరియా డెంగ్యూ రోగాలతో అప్రమత్తంగా ఉండండి



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని బురకాయ కోటలో శుక్రవారం సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిబద్ధతతో పాటించవలెనని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూచుకొనవనని పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు వారి పారేసిన టైర్లు పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని పై జగ్రత్తలు తీసుకోవడం వల్ల కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా నుండి బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చునని రాత్రి పడుకున్న సమయంలో దోమతెరలు వాడవలేని వారు శరీరం పూర్తిగా కప్పి ఉండే లేత రంగు దుస్తులు ధరించవలెను అని తెలిపారు. కీటక జనిత వ్యాధులు పైన అవగాహన కార్యక్రమం కల్పించి దోమల అభివృద్ధి చెందకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి. ఎంఎల్ హెచ్పి ప్రియాంక,ఏఎన్ఎంలు శివమ్మ. ఆషా. ముంతాజ్. అమ్మజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

రామాపురం మేజర్ న్యూస్: మండలంలో ని ఆదర్శ పాఠశాల నందు 7,8,9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరడమైనదని ప్రిన్సిపాల్ ఎన్ శ్యామలాదేవి తెలియ జేశారు 24 తారీఖున దరఖాస్తులు స్వీకరించి 26 తారీఖున ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ విధానంలో ఎంపిక జరుగుతుందని తెలియజేశారు.

# విద్యా సామాగ్రి వితరణ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణంలోని ముద్దనూరు రోడ్‌లో గల మెయిన్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులకు 8 వేల రూపాయల విలువ గల పుస్తకాలలో పలకలు పెన్సిల్లు పెన్నులు విద్యార్థులకు, ఉపాధ్యాయుడు రమణ రెడ్డి వారి కుమారుడు వెంకట ఆకాశ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ ఆధ్వర్యంలో అందజేశారు. ఉపాధ్యాయుడు రమణారెడ్డి మాట్లాడుతూ చదువుకోవడానికి వచ్చిన పిల్లల్లో విద్యపై పట్టు సాధించాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అందుకోవడానికి దోహదపడు తుందన్నారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ విధమైన ఆలోచనలు చేస్తూ పిల్లల ఉన్నతికి దోహదపడుతూ పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బిరెడ్డి, లలితమ్మ, సర్వేశ్వరి,సుధారాణి పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే జహా ప్రమాణం

## బెంగళూరు బస్టాండులో మిన్నంటిన సంబరాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నందు శాసనసభలో షాజహాన్ బాషా అను నేను అని మదనపల్లి ఎమ్మెల్యేగా జహా ప్రమాణ స్వీకారం చేశారు.దీనిని పురస్కరించుకొని శుక్రవారం మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండ్ నందు తెలుగుదేశం యువ నాయకుడు జునైద్ అక్బరి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకులు జునైద్ అక్బరీ మాట్లాడుతూ నేటి నుండి రాష్ట్రంలో ప్రజారంజక పాలన మొదలైందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రజలకు పూర్తి సమ యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పలాలు అందరికి అందేలా చూస్తారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎస్.ఏ. మస్తాన్, షంషీర్, నాగూర్ వలి,ఎస్.ఎం.రఫీ, ఇంతియాజ్,ఖాజా హుస్సేన్, దాదు, బీబీ సైదు, పూలకుంట్ల హరి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏపి ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ సమర్ధవంతంగా పనిచేస్తారు

## జనసేన నాయకులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యత లు స్వీకరించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని ఆయన క్యాంప్ ఆఫీస్ నందు శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ బాధ్యత లు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయనను కలవడం ఆనందంగా ఉంద న్నారు. మదనపల్లి జిల్లా సాధన కడప వయా మదనపల్లి–బెంగళూరు రైల్వే లైన్ మంజూరు తదితర అంశాలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ టిడిపి జనసేన ముందుగా మదనపల్లి జిల్లా ఏర్పాటుకు మాట ఇచ్చిన సంగతి గుర్తుచేశారని,త్వరలోనే మదనపల్లి జిల్లా సాకారమవుతుందని, కడప – బెంగళూరు రైల్వే లైను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రముఖ హార్సిలీ హిల్స్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిందిగా విన్నవించడం జరిగింది.పవన్ కళ్యాణ్ వివిధ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని,త్వరలోనే జనసేన పార్టీ జిల్లా వ్యాప్త సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతానకి కృషి చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారన్నారు. త్వర లోనే చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేయవలసిందిగా ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ని కోరినట్లు మైఫోర్స్ మహేష్ వెల్లడించారు.

# పండుగ వాతావరణంలో సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటాల ఏర్పాటు

## చంద్రబాబు ప్రజారంజక పాలన అందిస్తారని స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చంద్రబాబు నాయ కత్వంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నియో జకవర్గం జనరంజక పాలన సాగుతుందని మదనపల్లి పట్టణం 25వ వార్డు ఇంచార్జి రవినాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నక్కలదిన్నె వార్డు సచివాలయం నందు పండుగ వాతావరణంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఫొటోలు ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ వార్డులో ఎమ్మెల్యే సహకారంతో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయడంతోపాటు సమస్యలను పరిష్కరించి న్యాయం జరిగేలా చేయడం జరుగుతుందన్నారు.పాలనపై సంపూర్ణ అవగాహన కలిగిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో సానుకూలంగా స్పందిస్తారన్నారు. ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడు షాజహాన్ అని కితాబునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసులు నాయక్, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవీ నాయుడు,పవన్ కుమార్ నాయక్, రవి నాయక్,మారెప్ప నాయక్,వేణు గోపాల్ నాయక్,హరి నాయక్, రమణ నాయక్,వెంకట రమణ నాయక్,డేగల శీనా, సిమెంట్ రమణ,జేసీబీ మధు,రైస్ మిల్ శశి,ఎంఆర్పిఎస్ వాసు,మల్లులు పాల్గొన్నారు.

# కూరగాయల వారపు సంత వేలం



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకల చెరువు మండలంలోని చౌడసముద్రం పంచాయతీ వారపు సంతకు ఎంపీడీవో పోలప్ప ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఇందులో భాగంగా కూరగాయల వారపు సంత వేలం పాటను ఏ.విశ్వనాథ్ నాయుడు రూ.54400వేలకు వేలంలో సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి, సెక్రటరీ మరియు స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం కాలవపల్లి సచివాలయంను ఎంపీడీఓ మరియు ఈఓఆర్డీ అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలను చేశారు.

# సుందరయ్య కాలనీలో మంచినీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

### మున్సిపల్ కమిషనర్ ఇచ్చినటువంటి హామీలు నిలబెట్టుకోవాలి సిపిఎం



బద్వేలు, మేజర్‌న్యూస్: సుందరయ్య కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో మంచినీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం బద్వేల్ పట్టణ నాయకుడు ముడియం చిన్ని హెచ్చరించారు. శుక్రవారం ఉదయం బద్వేలు మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా సిపిఎం బద్వేలు పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో గత 15 సంవత్సరాల నుండి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో పొలాల్లోకి వెళ్లి మోటర్ నీళ్లు రాత్రుల సమయంలో తెచ్చుకోవడం జరుగుతుందన్నారు అయితే గతంలో అనేక తపాలుగా ఆర్టీవో  మున్సిపాలిటీ కమిషనర్ పూసలవాడ సచివాలయం అధికారులకు అనేక దఫాలుగా వినతి పత్రాలు ధర్నాలు నిర్వహించడం జరిగిందని అయితే సుందరయ్య కాలనీలో మంచినీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో మున్సిపల్ కమిషనర్ సుందరయ్య కాలనీలో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో బోర్ వేయడం జరిగిందని అయితే బోర్ వేశారు కానీ మోటర్ కనెక్షన్ ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని అనేక మార్లు మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయడం జరిగిందన్నారు.  ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చినటువంటి హామీలు నిలబెట్టుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటానికి శ్రీకారం చుడతామని వారు  హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ  అనంతమ్మ పట్టణ నాయకులు ఆంజనేయులు గోవర్ధన్ నారాయణ రాయప్ప జోష్ ఓబయ్య కైరున్ బీ మస్తాన్ బీ ఫాతిమా రామలక్ష్మమ్మ మాధవి చంద్రకళ అరుణ స్వీటీ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి-ఆరోగ్యంగా వుండండి

### జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సంజీవ్‌కుమార్



చక్రాయపేట మేజర్‌న్యూస్ : యోగా  చేయడం వల్ల ఆరోగ్యానికి  ఎంతో మేలు  జరిగే అవకాశాలు ఉన్నాయని జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ సంజీవ్‌కుమార్ తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. యోగా అంతర్జాతీయ దినోత్సవంగా గుర్తింపు చేసిన ప్రధాని మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో నిత్యం ప్రజలకు ఉరుకుల పరుకుల యాంత్రిక జీవనం యోగా వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. జీవన ఆరోగ్యపరిణామాలు శారీరిక మానసిక ఆరోగ్యం యోగా వల్లనే కలుగుతుంది చక్రాయపేట మండలం సురభి నాగలగుట్టపల్లె జడ్పీహెచ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్టూడెంట్స్‌తో కలసి వెంకటేశ్వర్లు, బిజెపి నేషనల్  కౌన్సిల మెంబర్ నాయకులు, కె.రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోము, దశరథ అశోక్‌రెడ్డి, ప్రేమలత, టీచర్స్ విద్యార్థులు ఈ యోగాలో పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : కడప ఆర్డీఓ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కడప ఆర్డీఓ జి. ఆర్ మధుసూదన్ హెచ్చరించారు. కడప ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా సిద్దవటం, ఒంటి మిట్ట, కడప, చెన్నూరు, వల్లూరు, తదితర సచివాలయాల్లో రెవిన్యూ, పోలీస్, మైన్స్ అండ్ జియాలాజీ శాఖల అధికారుల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తు న్నామన్నారు. వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లె ఇసుక రీచ్‌లో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తుండడంతో కడప డివిజన్ పరిధిలోని అన్ని సచివాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

# యోగా దైనందిన జీవితంలో భాగం కావాలి :  అదనపు ఎస్పీ



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) సుధాకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ దేశాల మేరకు నగరంలోని  ఉమేష్ చంద్ర స్మారక కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) సుధాకర్ పాల్గొని, పోలీసు అధికాం^లు, సిబ్బందితో కలసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ సుధాకర్ మాట్లాడుతూ  ప్రతీ రోజూ యోగా చేయడంతో అనారోగ్య సమస్యలు  దూరం కావడంతోపాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. కావున పోలీసు అధికారులు, సిబ్బంది శారీరక, మానసక సమతుల్యం కోసం తప్పనిసరిగా యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృషా ్ణరావు, ఎ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, డి.టి.సి డి.ఎస్పీ రవికుమార్, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ రమాకాంత్, ఆర్ఐ లు ఆనంద్, వీరేష్,శ్రీశైల రెడ్డి, టైటాస్, వన్ టౌన్ సి.ఐ భాస్కర్‌రెడ్డి, చిన్న చౌక్ సి.ఐ నం^సింహా రెడ్డి, పోలీసు అధికాం^లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుగవాసి బాల సుబ్రహ్మణ్యం కలిసిన కడపాయపల్లె నేతలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం కడ పాయపల్లె గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నేతలు శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు  సుగవాసి బాలసుబ్రమణ్యం ను  మర్యాదపూర్వంగా కలిసి సత్కరించారు సిద్ధవటం మండలంలో త్వరలో విస్తృతంగా పర్యటించి పార్టీ నేతలతో సమావేశం పెడతానని హామీ ఇచ్చినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు ప్రసాదు, పాలకొండయ్య వెంకటరమణ,రాజా, ఏరికలయ్య,కొండయ్య మేకల రమణ తెలియజేశారు కూటమి విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా కూడా నా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేసినట్లు వారు తెలిపారు

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



సిద్ధవటం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీ బ్రాహ్మణ వీధి లో ఉన్న శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ యోగాదినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు.ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. డిసెంబర్ 2014 లోఆమోదించబడింది.2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. ప్రస్తుతం మనం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని పిల్లలకు తెలియజేశారు. అలాగే పాఠశాల హెడ్మాస్టర్ రేవతి దేవి గారు పిల్లలందరినీ వరుసగా కూర్చోబెట్టి వాళ్ళ చేత మంచి మంచి యోగాసనాలు చేయించడం ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మంది పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పదునెక్కుతున్న వ్యవసాయ పరికరాలు

మొదటిపేజీ తరువాయి

దోహ దపడతాయి. అందుకే రైతన్నలు వేసవి దుక్కులకు అధిక ప్రాధాన్యతనిస్తారు. ప్రతి ఏటా ప్రవేశించే నైరుతి రుతుపవనాలు కూడా జూన్ మొదటి లేదా రెండో వారంలో ప్రవేశిస్తాయని,వర్షాలు కూడా ఈ ఎడాది సాధారంగానే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తుగా  సేద్యాలకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు పదునెక్కుతున్నాయి. పకృతి కూడా అన్ని విధాల రైతన్నకు సహకరించాలని ఆశిద్దాం.

# యోగాతో విద్యార్థుల్లో ఏకాగ్రత,మానసిక ఉల్లాసం

### విజయభారతి హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.నిశ్చిత (బుజ్జి)



మదనపల్లె,మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పట్టణంలోని స్థానిక విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అజంతుల్లా ఖాన్,విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.నిశ్చిత పాల్గొన్నారు.కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్,యోగా మాస్టర్ దుర్గాప్రసాద్ విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు.ఇందులో భాగంగా సూర్యనమస్కారాలు,యోగాసనాలు విద్యార్థులు చేయటం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అజంతుల్లా ఖాన్,విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.నిశ్చిత (బుజ్జి) ఆధ్వర్యంలో  విద్యార్థుల యోగా విన్యాసాలు ప్రదర్శించారు.స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.నిశ్చిత మాట్లాడుతూ యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక,మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని,ప్రతి రోజూ యోగా సాధన విద్యార్థులు చేయటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్, యోగా మాస్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ యోగా వల్ల విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి చదువులో బాగా రాణిస్తారని అన్నారు.ఇందులో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన యోగ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విజయభారతి స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేటర్ డి.అనిత,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ఏపి కార్ల్ నందు గల వ్యవసాయ కళాశాల నందు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ ఏ. డి- ఎం.రెడ్డిశేఖర్ మాట్లాడుతూ, 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుందని, యోగా" అనే పదం సంస్కృత మూలం "యుజ్" నుండి వచ్చింది, దీని అర్థం "చేరడం," "కలయిక", లేదా "ఏకం చేయడం". మనస్సు - శరీరం, లేదా ఆలోచనలు - చర్యలు లేదా సంయమనం- సంతృప్తి లేదా మానవులు - ప్రకృతి మధ్య సామరస్యాన్ని యోగా ప్రతిబింబిస్తుందన్నారు. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. ఇది మీతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వ భావనను కనుగొనడానికి ఒక మార్గం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల అధికారి ఇంచార్జ్- డా.కె.ఎన్. శ్రీనివాసులు, అకడమిక్ అధికారి - డా.హరిప్రసాద్,అధ్యాపకులు-డా.శ్రీనివాసులు, యోగా టీచర్లు నాగరాజు, శంకర్ రెడ్డి మరియు బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీరం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవవేడుకలు



మేజర్ న్యూస్, ఖాజీపేట: యోగ ద్వారా జ్ఞాపకశక్తి పెంపొందుతుంది యోగ ద్వారా మానసిక ప్రశాంతతో పాటు జ్ఞానప శక్తి సిద్ధిస్తుందని గ్రూప్ వన్ అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో లోని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రూప్ -1ఆఫీసర్ బీరం శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. లిబక వ్యక్తిని పూర్తిగా పునర్నిర్మించే శక్తి యోగాకు ఉందని ప్రతిరోజు యోగ చేయడం వలన విద్యార్థులకు మానసిక ప్రశాంతత, చదువుపట్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందుతాయని, తద్వారా విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని, అందుకుగాను ప్రతి రోజు పిల్లలు ధ్యానం, యోగ చేయాలని సూచించారు. బీరం విద్యాసంస్థల డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగాదినోత్సవం జూన్ 21న ఎందుకు నిర్వహిస్తారో తెలియ జేశారు. అలాగే యోగా అనేది వేద కాలం నుండి వస్తున్న మన సంస్కృతిలో ఒక ఆచారం అని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, వివిధ రకాల యోగాసనాలను, యోగాసనాలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పలు రంగాలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. యోగా దినోత్సవ వేడుకల్లో బీరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు పీ.ఈ.టీ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ యుపి స్కూల్ కు గుర్తింపు లేదు

కమలాపురం,మేజర్‌న్యూస్ : కమలాపురం మండలంలోని కొండాయపల్లి గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్‌కు ఎటువంటి గుర్తింపు లేదని మండల విద్యాశాఖ అధికారి బేబీ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణ స్కూల్ పేరుతో అనుమతులు పొంది పాఠశాల వద్ద శ్రీ నారాయణ యుపి స్కూల్‌గా పేరు పెట్టారని ఆమె పేర్కొన్నారు. గుర్తింపునకు సంబంధించిన ప్రతిపాదనలు పంపకపోవడం వలన పాఠశాలకు గుర్తింపు రాలేదన్నారు. కావున పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేవని ఆమె తెలిపారు. విద్యా వ్యవస్థకు ఈ పాఠశాలతో సంబంధం లేదనే విషయాన్ని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలని ఆమె కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



కమలాపురం,మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 సందర్భంగా సి ఎస్ ఎస్ ఆర్ & ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాల కమలాపురం నందు యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా. జి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ 2024 సంవత్సరం యొక్క ముఖ్య ఉద్దేశం "స్వీయ, సమాజం కోసం యోగా" అని ప్రకటించారని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో శారీరక, మానసిక ఉల్లాసం కోసం, ఆరోగ్యం కోసం యోగా చేయాలని తెలిపారు. అధ్యాపకులు సి.అయ్యవారు అధ్యాపకులు, విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు. అలాగే ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ప్రతి రోజు యోగాసనాలు వేసినట్లయితే ఆరోగ్యం దృఢంగా తయారవుతుందని, అదే విధంగా ఆరోగ్యంగా ఉండి తమ జీవన ఆయుష్షు రేఖను పెంచుకున్న వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది.

## వ్యక్తి అనుమానాస్పద మృతి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నియోజ వర్గ పరిధిలోని మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో దూదేకుల హుస్సేన్ వలి వయసు 45 సంవత్సరాలు. తండ్రి పెద్ద మాబుస. వద్దిరాల సచివాలయం దగ్గర అనుమానాస్పదంగా మృతి చెందారు. వివరాలల్లోకి వెలితే గొల్లపల్లె క్రషర్ మిషన్ ఆపరేటర్‌గా పని చేసేవాడు. ఇతని సొంత గ్రామం పెద్దముడియం ఇతనికి భార్య, ఇద్దరు కొడుకులు, ఇతనికి మద్యం సేవించే అలవాటు కూడా ఉంది.ఇతను గురువారం సాయంత్రం ఏడు గంటలకు వద్దిరాలకు పల్సర్ బైక్ పైన వచ్చాడు. అతని బైకు నంబర్ ఏపి 04ఎక్యూ 8269 ఇతను మృతి అనుమానస్పదంగా ఉందని దీనిని పోలీసులు ఛేదించి వారి కుటుం బానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మూకాశ్మీర్ లోని అనంత నాగ్‌లో ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వేలాది మంధితో దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్తాండ సూర్య దేవాలయంలో జరిగిన సామూహిక ఓంకార ఉచ్చరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ అధ్యక్షు రాలు దేవకీ మాతాశ్రీ పాల్గొని ఆరోగ్య భారత్ నిర్మానానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన యోగా ఉత్సవం స్ఫూర్తి తో ప్రతి రోజు ప్రజలు ఓంకార ఉచ్చారణ చేసి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని కోరుకుంటున్నాను. అవ్వారు సుబ్బ రామయ్య ఓం మండలి ధ్యాన కేంద్రం వారు తెలిపారు.

## మహిళ డిగ్రీ కళాశాలలో యోగ దినోత్సవం పై అవగాహన సదస్సు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన సదస్సు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ తరపున నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎం రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ యోగా అంటే మీ ప్రాధాన్యతలు, శరీరము, మనస్సు, భావోద్వేగాల నుండి మీ జీవము దిశగా మార్పుదం,భ్రమల నుంచి వాస్తవానికి మారడం. సరిగా చేస్తే ప్రతి ఆసనం ఒక శక్తి ప్రక్రియని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు విద్యార్థుల ఆరోగ్యం కొరకు యోగ అవసరమని ప్రోత్సహిస్తూ ఉంటారు. యల్. సుధీర మాట్లాడుతూ ఒంటరితనం, ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి శారీరక, మానసిక ఆరోగ్య సవాళ్లను అధిగమించటంలో యోగాకు ఆదరణ పెరిగిందని వివరించారు. డాక్టర్.సి. బాలనారాయణ మాట్లాడుతూ యోగా అనేది ఒకరి శరీరం యొక్క సంగీతము మరియు లయ వంటిది అని వివరించారు.డా.యు. శ్రీనీత మాట్లాడుతూ యోగా రోజు చేయడంతో శరీరము ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. ఇతర అధ్యాపక బృందం ఈ సదస్సులో పాల్గొన్నారు.

## యోగ చేయండి -ఆరోగ్యంగా ఉండండి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.జ్యోత్స్న స్వర్ణలత



బద్వేలు మేజర్‌న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తొట్టిగారిపల్లిలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ పురస్కరించుకొని తొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.జ్యోత్స్న స్వర్ణలత, డాక్టర్ జె.వినయ్ కుమార్ డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, జరపడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ శారీరిక శ్రమ సూర్య నమస్కారాలు యోగ ప్రణయనం చేసి మానవులకు బిపి షుగరు మొదలగు దీర్ఘ కాలిక వ్యాధులను నివారణ చేసుకోవచ్చునని,పేర్కొనడమైనది.ఈ కార్యక్రమంలొ బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రవతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.వెంకటమ్మ హెల్త్ సూపర్వైజర్ గంగభావని హరిస్నా, సి.హెచ్.ఓ. వెంకట సుబ్బయ్య ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ శ్రీరామయ్య ఖాసీం హెల్త్ అసిస్టెంట్, ఏ.ఎన్.యం ఆశలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ, మరియు ప్రభుత్వ బాలుర ,బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు యోగా కార్యక్రమాలను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిత్రా, రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతమ్మ మాట్లాడుతూ, విద్యార్థులు మానసిక ఉల్లాసం మరియు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగాసనాలు ఎంతో ముఖ్యమని, అన్నారు.2014 సెప్టెంబర్ 27వ తేదీన జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో యోగాసనాల గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడగా అందుకు 197 మంది సమతించారు. అప్పటినుండి అంతర్జాతీయ యోగా డేను ప్రపంచమంతా చేసుకుంటున్నారు. భారతదేశంలో జూన్ 21వ తేదీన యోగ దినోత్సవాన్ని అధికారంగా ప్రకటించారు. దీనిని అన్ని పాఠశాలలోనూ, అనేక ఆశ్రమాలలోను, హాస్టల్స్ లోను తప్పనిసరిగా చేయాలని ఉత్తర్వులను జారీ చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల పీఈటీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా రా'రాజు'

మొదటిపేజీ తరువాయి

పట్ల తమ విధేయతను చాటుకుంటూ, గతంలో ఎవరికీ సాధ్యం కానీ విజయాలను అన్నమయ్య జిల్లాలో రాజు సారథ్యంలో సాధించారు. గత ఎన్నికలలో ఒక్క సీటు కూడా టిడిపి గెలుచుకోలేని పరిస్థితుల నుండి ఈ ఎన్నికలలో కొన్ని నియోజకవర్గాలలో హెూరాహెూరీ, ఓటమి చెందే నియోజకవర్గం ను లో కూడా తన చాణక్యంతో విజయాన్ని కట్టబెట్టిన ఘనత చమ్మర్తి జగన్ మోహన్ రాజు కి చెందుతుంది. రాజకీయం అంటే తనను నమ్మిన పార్టీతో పాటు, తన నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు అండగా నిలిచే అసలైన నాయకత్వం జగన్ రాజు అందిపుచ్చుకోవడంతో అతి తక్కువ కాలంలోనే పార్టీ అధినేత పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా అన్నమయ్య జిల్లాలో తన పని తీరుతోనే మెజార్టీ సీట్లు సాధించి అధినేతకు బహుమతిగా ఇచ్చి అన్నమయ్య జిల్లా రారాజు అనిపించుకున్నారు.

### పెద్దిరెడ్డి కోటలో చమర్తి చాణక్యం

అన్నమయ్య జిల్లా అంటే వైసీపీకి కంచుకోట తో పాటు, పెద్దిరెడ్డి కుటుంబానికి పెట్టని కోట. అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ పెద్దిరెడ్డి కుటుంబ హవ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే అలాంటి పెద్దిరెడ్డి కుటుంబ హవాను బద్దలు కొట్టి, వైసిపి వారు పెద్దిరెడ్డి కుటుంబమే ఆశ్చర్యపోయేలా విజయాలు దక్కించుకోవడంలో చమర్తి చాణిక్యం ప్రదర్శించారు. రాజంపేట టికెట్ ఆశించి అధిష్టానం ఆదేశాలతో వెనక్కి తగ్గిన ఆయన తనకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు రాత్రి పగలు అనక పార్లమెంటు వ్యాప్తంగా జోరుగా కూటమి నాయకులను ఒక్కటి చేసి, ఎక్కడికక్కడ గెలుపు వ్యూహాలను రచించారు. ముఖ్యంగా క్షత్రియ సామాజిక వర్గాన్ని అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థులకు అండగా నిలిచేలా చేయడంలో ఆయన పూర్తిగా సక్సెస్ అయ్యారు. అలాగే ప్రతి నియోజకవర్గ అభ్యర్థులతో పాటు ఆయా ఇన్చార్జిలను మమేకం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పాటించవలసిన సూచనలను అందిస్తూ, ఒక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ప్రచారం నుండి పోలింగ్ దాకా ప్రతిక్షణం విలువైనదని ఆ విలువను ఎలా వినియోగించుకోవాలో తెలుసుకుంటూ అభ్యర్థులకు భరోసా ఇస్తూ, ఎప్పటికప్పుడు అధినేత ఆదేశాలను వారికి చేరవేస్తూ వారి గెలుపులో ప్రధాన భూమిక పోషించారు. మరి చూడడానికి ఎంతో సౌమ్యంగా కనిపించే జగన్మోహన్ రాజు రాజకీయంగా మాత్రం ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో అన్నమయ్య జిల్లాలో మా రాజుగా నిలబడిపోయారు. మరి తనకు అవకాశం ఇచ్చిన అధినేత ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి అన్నమయ్య జిల్లాలో పసుపు జెండా ఎగరవేసేందుకు ఆయన చేసిన కృషి పై ప్రతి ఒక్కరు ప్రశంసలు కురిపిస్తున్నారు.

### మదనపల్లి విషయంలోనూ కీలకపాత్ర

మదనపల్లి నియోజకవర్గంలో ఒకానొక సమయంలో పోల్ మేనేజ్మెంట్లో వైసీపీ హవాని తట్టుకో లేని సమయంలో టిడిపి పార్టీని జగన్ రాజు ముందుండి నడిపించారు. ఒకవైపు మదనపల్లి టిడిపి అభ్యర్థికి నియోజకవర్గంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న హెూల్ మేనేజ్మెంట్ లో మాత్రం వైసిపి హవాన్ తట్టుకునే పరిస్థితి లేకపోవడంతో ఆ బాధ్యతలను కూడా జగన్ రాజు తీసుకొని ఎన్నికల అయ్యేదాకా మదనపల్లి పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ టిడిపి జెండా రెపరెపలాడడంలో ప్రధాన భూమిక పోషించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గడచిన ఎన్నికలలో కూటమి నాయకుల గెలుపు కోసం చేసిన కృషిని ఎవ్వరూ కాదని లేని విషయం. మరి అన్నమయ్య జిల్లాలో పార్టీని ఎవరు ఊహించని స్థితికి తీసుకువెళ్లిన చమర్థి జగన్మోహన్ రాజు కృషిని గుర్తించి అధినేత కూడా ఆశీస్సులు అందించి ఆయనకు మరింత సముచిత గౌరవం అందిస్తే భవిష్యత్తులో టిడిపిని అన్నమయ్య జిల్లాలో తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తారని, పార్టీకి విధేయులుగా పార్టీ ఆదేశాలను శిరసావహించే వారికి ప్రాధాన్యత ఇస్తే ఎలాంటి ఫలితాలు రాబట్టవచ్చో చమర్తి అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షునిగా నియమించడమే ఉదాహరణ. మరి బలమైన పెద్దిరెడ్డి కోటను బద్దలు కొట్టి అన్నమయ్య జిల్లాలో వైసీపీని డిఫెన్స్ లో పడేసిన జగన్ రాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## జంధ్యాల కవిత్వం కమనీయం

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్న్యూస్: కరుణశ్రీగా ప్రసిద్ధులైన జంధ్యాల పాపయ్య శాస్త్రి కవిత్వం ప్రత్యేక శైలిని కలిగి, ఆలోచనాత్మ కంగా ఉండి పాఠకుల్ని మంత్రము గ్ధుల్ని చేస్తుందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఒన్ టౌన్ దగ్గర ఉన్న కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో శుక్రవారం జంధ్యాల పాపయ్య శాస్త్రి 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ముందు గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు అనంతరం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కరుణ శ్రీ రాసిన ఉదయశ్రీ. కరుణ శ్రీ,విజయ శ్రీ, లలిత సుగుణ జాల తెలుగు బాల, ప్రేమ మూర్తి,స్వప్న వాసదత్తం, భాగవత వైజయంతిక గ్రంథాలు తెలుగు సాహిత్య లోకంలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. కవి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ కరుణ శ్రీ కవిత్వం సంప్రదాయ, ఆధునిక, ఆధ్యాత్మిక అంశాలతో కలిసి ఉంటుందని, కరుణ శ్రీ లాంటి మహెూన్నత కవి మనకు లభించడం ఆంధ్రుల అదృష్టమే అన్నారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు జీవకల సత్యనారాయణ మాట్లా డుతూ జంధ్యాల పాపయ్య శాస్త్రి నవరసాల్లో కరుణ రసాన్ని తన కావ్యాల్లో అత్యద్భుతంగా ఉపయోగించుకున్నారని అయన రాసిన ఎక్కువ కావ్యాలు కరుణ రసాత్మకంగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు గంగయ్య, గండి రామసుబ్బయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, గంగయ్య యాదవ్, వెంకటరమణ, గడికోట రెడ్డయ్య,మాదిరెడ్డి వెంకటరమణ,బాల ఓబయ్య,జ్యోతి జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకోవడం పిల్లల హక్కు చదివించడం పెద్దల బాధ్యత

లింగాల ఇన్చార్జ్ ఎంఈఓ రామకృష్ణయ్య



లింగాల మేజర్న్యూస్: లింగాల మండలంలో లింగాల ఇంచార్జ్ ఎంఈఓ రామకృష్ణయ, మాట్లాడుతూ బడీఈడుపిల్లలందరూ తప్పనిసరిగా బడిలో చేర్చాలని, నేటి దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పక చేర్చాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వాలంటీర్లు అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వ సత్సంకల్పమైన నేనుబడికి పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, జులై 13లోగా లింగాలమండలంలో బడికిపోని విద్యార్థులు( డ్రాపౌట్స్) లేరనే డిక్లరేషన్ ఇవ్వాలని లింగాల మండల విద్యాశాఖాధికారి రామకృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నేనుబడికిపోతా అనే కార్యక్రమంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హై స్కూల్ నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించి, లింగాల బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేసి పిల్లలను బడిలో చేర్చాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగాల మండల డిప్యూటీ తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేనుబడికిపోతా కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఇంచార్జి ఎంఇఓ రామకృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి, సీఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం

హెచ్ఎం శివమునెమ్మ

వేంపల్లె మేజర్ న్యూస్: ప్రతి యోగా చేయడం ద్వారా క్రమశిక్షణ, శారీరక, మానసిక దృఢత్వం పొందవచ్చని జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శివమునెమ్మ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విధ్యార్థులతో యోగా ఆసనాలు, వాటి ఉపయోగాలపై స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు రాజశేఖర్, జయప్రద, రవి ప్రాన్సిస్, తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



వేంపల్లె మేజర్న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, ఏపి రెసిడెన్షియల్ ఉర్దూ స్కూల్ ప్రాంతాల్లో యోగా దినోత్సవం పై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ స్వాతిసాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ సాధన చేయాలని, ఒత్తిడిని దూరం చేస్తుందన్నారు. అలాగే రోగ నిరోధక శక్తి, ఎముకలు దృఢం, రక్తపోటు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మతిమరుపు, రక్తప్రసరణ, శరీరంతో పాటు మెదడు బాగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్ వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ సుగుణమ్మ, పిఇటి హేమలత, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, మైలవరం, పెద్దముడియం,
అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, పెనగలూరు. గాలివీడు
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468
8897594213

# వాడవాడలా అంతర్జాతీయ యోగా దినోత్సవం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణము నందు ఎన్డీఏ కూటమి నాయకులు మేకల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగాస నాలు వేయడం, ఒక్కొక్క ఆసనానికి సంబంధించిన వ్యాధి నిరోధక శక్తి విషయలను క్షుణ్ణంగా వివరిస్తూ, సాగిన ఈ దినోత్సవంలో జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జగదీష్ యోగ ప్రాముఖ్య తను, జ్ఞాపక శక్తికి ఉపయోగపడే ఉపయోగపడే వివరించారు. కార్యక్రమంలో చిలంకూరు సత్యం మండలంలోని నాయకులు ఎంపీటీసీ నవీన్ మండలాధ్య క్షుడు శ్రీనివాసులు టౌన్ అధ్యక్షులు ప్రకాశం, రామ్మోహన్ రెడ్డి,సురేంద్ర రెడ్డి, మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు శుక్రవారం జమ్మలమడుగు ఎన్డీఏ కూటమి కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమ్మలమడుగు ఎమ్మెల్యే సి ఆదినారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జ్ సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి ,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సి.గోవర్ధన్ రెడ్డి ఏపీ బీజేవైఎం ఉపాధ్యక్షుడు సి.రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి రాష్ట్ర బీజేపీ ఎస్ సి మోర్చా కార్యదర్శి మేకల ఆంజనేయులు శేషారెడ్డి పల్లె సర్పంచ్ గురు శేఖర్ రెడ్డి మహిళ నాయకురాలు మల్లికా, మల్లీశ్వరి కడప జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి లక్ష్మీనారాయణ బండి సుబ్బరాయుడు పాలూరు చంద్రశేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



పుల్లంపేట, మేజర్ న్యూస్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లంపేట ఎస్బివిడి సభా జూనియర్ కాలేజీలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా వల్ల మనకు జరిగే ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుల్లంపేట ఎంఈఓ చక్రధర్ రావు నాగ తిరుమలరావు ఎస్సై రఘురాం, యోగ మాస్టర్ ఎన్చంద్ర కుమార్ కాలేజీ ప్రిన్సిపల్ బాలాజీరాజు ఎన్డీఏ నాయకులు కంబాల శ్రీనివాసులు, రాం ప్రసాద్ రెడ్డి, కమలాపురం మనోహర్ రెడ్డి, ప్రసాద్, పర మేష్, ఆరే సుధాకర్, దేవరకొండ నవీన్, కాలేజీ సిబ్బంది కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# గ్యారంపల్లి కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



కె.విపల్లి మేజర్ న్యూస్ యోగా దినోత్సవ సందర్భంగా కేవీ పల్లి మండలం లోని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలనందు విద్యార్థులకు ఆయుష్ హాస్పిటల్ యోగ మాస్టర్ రమేష్ ఫిజికల్ డైరెక్టర్ నరేంద్రబాబు యోగాసనాలు చేయించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చెన్న కేశవులు శుక్రవారం తెలియజేశారు. విద్యార్థులు ఆసనాలతో పాటు ప్రాణాయామము, యోగ ముద్రలు చేయటం వలన శరీరంలోని వివిధ భాగాలు స్వచ్ఛతను పొంది శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా పెరుగుతుందని ప్రిన్సిపాల్ చెన్నకేశవులు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు భూపతి, శేఖర్, హరినాథ్ కొండయ్య, పిడి నరేంద్రబాబు, అన్నపూర్ణ, సౌజన్య మొదలగువారు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినిలకు యోగా గురువు, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి యోగా ఆసనాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో యోగా నిరంతర ప్రక్రియగా అలవరచుకోవాలని, నిత్యం యోగా చేయడం ద్వారా శారీరకంగాను, మానసికంగాను ధృఢత్వం కలిగి ఉండటం కార్యక్రమం లో కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్, ప్రోగ్రామ్ అధికారిణి నాగేంద్రమ్మ, యోగా శిష్యులు నాగరాజు, నీలావతి, ప్రభావతి, స్నేహిత అమృతహస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

# యోగాతో క్రమశిక్షణ, శారీరక ధృఢత్వం



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రతి యోగా చేయడం ద్వారా క్రమశిక్షణ, శారీరక, మానసిక ధృఢత్వం పొందవచ్చని జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శివ మునెమ్మ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విధ్యార్థులతో యోగా ఆసనాలు, వాటి ఉప యోగాలపై స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు రాజశేఖర్, జయప్రద, రవి ప్రాన్సిస్ పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో యోగ దినోత్సవం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా పులివెందుల చిన్న రంగాపురం గ్రామంలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా యోగగురువులు వెంకట్రామిరెడ్డి కృష్ణారెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేటెడ్ డీన్ సర్దార్ బేగం కళాశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనగా, యోగ గురువులను కళాశాల అసోసియేటెడ్ డీన్ ఉపాధ్యాయ బృందం కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పి జయమ్మ, ఎం కీర్తి రెడ్డి, రాజశేఖర్, కే నివేదిత, రాజశేఖర్, ఎన్ వి సుబ్బారెడ్డి, కే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో అంతర్జాతీయ యోగ దినోత్సవం శుక్రవారం ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మీ,వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి,సోషల్ వర్కర్ గీత విచ్చేయగా చిన్నారులు, వృద్ధులు, సిబ్బంది కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు.మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్,నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాలతో వెలుగు సంస్థ ఆధ్వర్యంలో జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చిన్నారులు,వృద్ధుల మధ్య జరుపుకోవడమైంది.ఈ సందర్భంగా సిబ్బంది విజయ కుమారి మాట్లాడుతూ మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ యోగను ప్రతి ఒక్కరు చేసేలా దేశ వ్యాప్తంగా చర్యలు తీసుకున్నారనీ,యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యమని తెలిపారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనస్సు,బుద్ధిని ఏకం చేసి, ఆలోచనలను నియంత్రణ చేసుకోవాలని,ప్రతి ఒక్కరు యోగాని వారి దిన చర్యలో భాగం చేసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత,చిన్నారులు, వృద్ధులు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యవంతమైన జీవితం

## డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ నాయక్



కడప మేజర్ న్యూస్ యోగాతో లభించే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడానికి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన యోగబ్యాస ప్రదర్శనక ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్నాయక్ పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగ వ్యాసం సులువైన సాధనమని నిత్యం యోగా చేయడం వల్ల శరీరాన్ని,మనస్సును ఏకం మానసిక ప్రశాంతత చేకూరుతుంది అన్నారు అందుకే ఒత్తిడిని అధిగమించడానికి,శారీరక ఆరో గ్యం కోసం ప్రపంచం మొత్తం యోగాను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుంటోంది. అనంతరం విద్యార్థులు పాటు ఆసనాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సీడప్ డిస్టిక్ మేనేజర్ వేణుమాధవ్ , నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సి ఎస్ ఇంతియాజ్ అహ్మద్ తోపాటు సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# ఘనంగా యోగా దినోత్సవం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ కళాశాల నందు కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ శిబిరం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న నిర్వహిస్తున్నామని విశిష్టతను కళాశాల విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన కళాశాల విద్యార్థులకు నన్నూరి వెంకట శివ యోగ పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో యోగా మాస్టర్ వెంకట శివను సన్మానించారు. లీలావతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వై దీప్తి కిరణ్ నిచ్చల రవిశంకర్ బాబు ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మూకాశ్మీర్ లోని అనం త నాగ్లో ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వేలాది మంధితో దేశ భక్తి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్తాండ సూర్య దేవాలయంలో జరిగిన సామూహిక ఓంకార ఉచ్చరణ కార్యక్రమనికి ముఖ్య అథిదిగా సంస్థ అధ్యక్షురాలు దేవకీ మాతాశ్రీ పాల్గొని ఆరోగ్య భారత్ నుర్మానానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కాశ్మీర్లో జరిగిన యోగా ఉత్సవం స్ఫూర్తితో రోజు ప్రజలు ఓంకార ఉచ్చారణ చేసి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని కోరుకుంటున్నాను. అవ్వారు సుబ్బరామయ్య ఓం మండలి ధ్యాన కేంద్రం వారు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధి లోని కళాశాలలు, పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యోగాస నాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా ఉండా లంటే ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాలన్నారు. యోగాతో జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగు తుందన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడు తుందని, ప్రతిరోజు యోగాసనాలు విద్యార్థులు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శీను నాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ విశ్వలత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ చిన్న వెంకటేసు, పీడీలు సౌభాగ్యవతి, సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగడే దినోత్సవం



బద్వేల్ మేజర్‌న్యూస్: యోగ దినోత్సవం సందర్భంగా బద్వేలు కోర్టు భవనముల, సముదాయంలో నిర్వహించబడిన యోగడే శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం యోగ శిక్షణ గురువు అమరేంద్ర నాథ్ రెడ్డి ద్వారా యోగ శిక్షణ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని మండల న్యాయసేవ అధికార సంస్థ కోర్టు భవనముల సముదాయము బద్వేలు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జ్ పద్మశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో కోర్టు సిబ్బందికి బార్ అసోసియేషన్ న్యాయవాదులకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించడమైనది.

## విద్యార్థులకు మానసిక దృఢత్వం యోగాతోనే సాధ్యం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలంలోని సింహాద్రిపురం ప్రాథమిక పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు యాస్మిన్ విద్యార్థులకు యోగ ఆసనాలను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా యోగ ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులు నిత్యజీవితంలో యోగ తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని తద్వారా మానసిక దృఢత్వం మరియు శారీరక ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగ ద్వారా కలిగే మరిన్ని ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 8 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

పెద్దమండ్యం, మేజర్ న్యూస్: పెద్దమండ్యం మండలములోని పాపేపల్లి పంచాయతీ గొల్లవానికుంట సమీపములో ములకలచెరువు సిఐ తమ్మిశెట్టి మధు తమ సిబ్బందితో శుక్రవారం పేకాట స్థావరాలు పై దాడి చేసి 8 మందిని అదుపులోని తీసుకొని వారివద్ద నుండి 101560 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడిలో ఎస్ ఐ చలపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగతో చక్కటి ఆరోగ్యం

### శ్రీ యాదల శేషగిరి స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు(అంజి)..



వల్లూరు మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరికి యోగ చేయడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఆంజనేయులు(అంజి) అన్నారు, మండల పరిధిలోని శ్రీ యాదలా శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పిల్లల చేత యోగ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# అందరం శ్రమిద్దాం వైవియు కీర్తిని పెంచుదాం

### విసి ఆచార్య చింతా సుధాకర్ భేటీ





కడప వైవీయూ, మేజర్‌న్యూస్: ఏకకాలంలో 52 ప్రాజెక్టులు పొందిన విశ్వవిద్యాలయం వైవియు కావడం గర్వకారణంగా ఉందని ఈ ప్రగతి వెనుక ప్రతి అధ్యాపకుడు కృషి దాగి ఉందని ఉపకులపతి ఆచారి చింతా సుధాకర్ స్పష్టం చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం 2024 -25 విద్యా సంవత్సరం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. వేసవి సెలవులు ముగించుకొని కళాశాల ప్రారంభించిన తొలి రోజే ఆచార్యులు సహా తోటి ఆచార్యులతో శుక్రవారం వీసీ ఆచార్య చింతా సుధాకర్ వైవీయూ సెమినార్ హాల్లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్ నుంచి 3.5 కోట్ల నిధులతో ప్రాజెక్టులు మంజూరు కావడం, ఇంత ఎక్కువ మందికి ప్రాజెక్టులు వచ్చిన విశ్వవిద్యాలయం వై వి కావడంతో అధ్యాపకులను అభినందించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనల ప్రగతి చూసి జాతీయ సంస్థలు పరిశోధన ప్రాజెక్టులు మంజూరు చేసే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు పొందిన అధ్యాపకులు వారి వద్ద స్కాలర్లను నియమించుకొని వారికి ఆర్థికంగా సహకరించాలన్నారు. తద్వారా భవిష్యత్ పరిశోధకులైన స్కాలర్ల ఆర్థిక సమస్యలు తీరుతాయని, పరిశోధనల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రభావవంతంగా పనిచేయాలని, పాటిస్తూనే విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు పెంచే లా శ్రమించాలని కోరారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ నాలుగో సెమిస్టర్ విద్యార్థుల సమాధాన పత్రాల మూల్యాంకనం త్వరితగతిన పూర్తి చేసి ఫలితాలు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలన్నారు. ప్రిన్సిపల్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ రూస ప్రాజెక్టులు అందుకున్న అధ్యాపకులను ప్రశంసించారు. ఇది ప్రగతికి సూచికగా ఆయన అభివర్ణించారు. గత విద్యా సంవత్సరము అకడమిక్ గా పరిశోధనల పరంగా విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకువెళ్లారని మరింత రెట్టించిన ఉత్సాహంతో మనమందరం పనిచేస్తామని కోరారు. ఈ సమావేశంలో సహాయ ఆచార్యులు, సహ ఆచార్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

### పగలే వెలుగుతున్న వీధిలైట్లు



తొండూరు మేజర్‌న్యూస్ : తొండూరు పరిధిలోని 15 గ్రామపంచాయతీలో కరెంటు లైన్ మాన్ ల సిబ్బంది నిర్లక్ష్యం వలన పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. కాలనీలోని ఎక్కువ స్తంభాలకు రెండు లైట్ల చొప్పున ఎల్ఈడి బల్బులు అమర్చారు .అయితే సాయంకాల సమయాల వేళలో లైట్లు వేసి ఉదయం లైట్లు ఆఫ్ చేయవలసిన వేయాల్సిన కరెంట్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూనే వెలుగుతూనే ఉంటాయని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వీధిలైట్లను టైం టు టైం ఆన్ ఆఫ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బద్వేల్ ప్రజల సమస్యలు స్వీకరించిన బొజ్జా రోశన్న



బద్వేలు, మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్ పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బిజెపి టిడిపి జనసేన నాయకులు బొజ్జా రోషన్న శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల నుండి వినతి పత్రాలు సమర్పించేందుకు కూటమి నాయకులు కార్యకర్తలు పలు సమస్యలపై వచ్చిన ప్రజలతో వారి సమస్యల గురించి చర్చించి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తామని ఆయన తెలిపారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఆదరించి అభిమానంతో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్యలున్నా అన్న దృష్టికి చేస్తే అధిష్ఠానంతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## బాలికల గురుకుల పాఠశాలలో యోగ దినోత్సవ కార్యక్రమం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: సింహాద్రిపురం పంచాయితీ పరిధిలోని నిడివెళ్ళ కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం యోగ దినోత్సవా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బిజెపి నాయకులు లక్ష్మీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ జూనియర్ కళా శాల ఆర్‌టిడి ప్రిన్సిపాల్ వెంకట నాదరెడ్డి యోగా ప్రాముఖ్యాన్ని వివరిస్తూ మానసిక ప్రశాంతతకు శారీరక ఉల్లాసానికి సంపూర్ణ ఆరోగ్యానికి భారతీయ సాంస్కృతి చూపిన మార్గం యోగ అని, యోగ అంటే తనువులు మనసును ఆత్మను ఏకం చేసే ఒక సాధనం అని ప్రతి ఒక్కరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెజిబి పాఠశాల ప్రిన్స్ పల్ గురుదేవి ప్రకాష్ రెడ్డి నల్లయ్య బాల కృష్ణారెడ్డి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అందుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని నివేదిత పాఠశాల సమీపంలో ఉన్న అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం లింగాల మండలం కర్ణ పాపాయపల్లి గ్రామానికి చెందిన వెన్నపూస జయరామక్రిష్ణారెడ్డి కుమారుడు సుజిత్ రెడ్డి 13 వ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను అందుల ఆశ్రమంలో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చి పుట్టినరోజులకు అనవసర ఖర్చులు చేయకుండా అన్నదాన కార్యక్రమం చేయడం వల్ల పదిమందికి కడుపు నింపిన వాళ్లమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉమాదేవి , సాయి రమ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లంపేట ఎస్ బి వి డి సభా జూనియర్ కాలేజీలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా వల్ల మనకు జరిగే ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుల్లంపేట ఎంఈఓ చక్రధర్ రావు మరియు నాగ తిరుమల రావు మరియు ఎస్సై రఘురాం , యోగ మాస్టర్ ఎన్ చంద్రకుమార్ మరియు కాలేజీ ప్రిన్సిపల్ బాలాజీ రాజు మరియు ఎన్డీఏ నాయకులు కంభాల శ్రీనివాసులు, రాంప్రసాద్ రెడ్డి, కమలాపురం మనోహర్ రెడ్డి, ప్రసాద్, పరమేష్, ఆరే సుధాకర్ ,దేవరకొండ నవీన్, కాలేజీ సిబ్బంది కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.